

ముస్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మను సన్మానిస్తున్న ఎమ్మెల్యే చిట్టెం

## అభివృద్ధిలో అమరచింతను ఆదర్శంగా నిలపాలి

- మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

అమరచింత, జూన్ 19 : జిల్లాలోని ఐదు మున్సిపాలిటీల్లో అమరచింత మున్సిపాలిటీని అభివృద్ధిలో ఆదర్శంగా నిలిపేలా పాలకవర్గం సభ్యులు, అధికారులు ప్రజలతో మమేకమై పనిచేయాలని మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి సూచించారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మున్సిపాలిటీని టీఎస్ బీపాస్‌లో వందకు వందశాతం అనుమతులను జారీ చేయడంలో రాష్ట్రంలో మొదటిస్థానంలో నిలిపి మంత్రి కేటీఆర్‌తో ప్రశంసలు పొందడంలో పూర్తి సహాయ సహకారాలను అందించిన ఎమ్మెల్యే చిట్టెంను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అమరచింతను ఇంకా అభివృద్ధి చేయాలని, అందుకు ప్రజల సహకారం ఎంతో అవసరమని, పాలకవర్గ సభ్యులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అనంతరం మున్సిపల్ చైర్‌పర్సన్‌ను పూలమాల శాలువతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ నాగభూషణంగౌడ్, కౌన్సిలర్ రాజ్‌కుమార్, కో ఆప్షన్ సభ్యులు ఏపీ రాజేందర్, బీఆర్ఎస్ నాయకులు నర్సింహులుగౌడ్, రఫీ ఉన్నారు.

### నేటి నుంచి సూగూరు ఉర్సు



ఉత్సవాలకు ముస్తాబైన సూగూరు దర్గా

పెబ్బేరు, జూన్ 19 : ఎంతో ప్రసిద్ధిగాంచిన మండలంలోని సూగూరు గ్రామంలో నిర్వహించే ఉర్సు మంగళవారం నుంచి ప్రారంభం కానున్నది. మూడురోజులపాటు సయ్యద్ షా ఫకీరుల్లా షా ఖాద్రీ ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు గ్రామస్తులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ప్రతి ఏడాది జరిగే ఉత్సవాలకు చుట్టు పక్కల ప్రాంతాల నుంచే గాకుండా, పొరుగు రాష్ట్రాల నుంచి మతాలకు అతీతంగా భక్తులు హాజరవుతారు. మంగళవారం పాత సూగూరులో ఉన్న తలిబ్‌షా మాలా ఖాద్రీ దర్గా నుంచి గంధం తీసుకొస్తారు. బుధవారం దీపారాధన, ఖవ్వాలి, గురువారం ఫాతెహాతో ఉర్సు ఉత్సవాలు ముగుస్తాయని దర్గా పీఠాధిపతి సయ్యద్ మక్బుల్ పాషా తెలిపారు. ఉత్సవాల సందర్భంగా దర్గాను అందంగా అలంకరించారు.

### రేపు వాహనాల వేలం

వనపర్తి టౌన్, జూన్ 19: జిల్లా ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ వినయ్ ప్రభు ఆధ్వర్యంలో బుధవారం వాహనాల వేలం నిర్వహిస్తున్నట్లు సీఐ సుభాష్‌చందర్ తెలిపా రు. వనపర్తిలో ఐదు వాహనాలకు వేలం నిర్వహిస్తారని, అందులో హీరో గ్లామర్‌కు ఎంతఖ ప్రకారం రూ.10 వేలు, హోండా షైన్ రూ.3వేలు, మారుతి సుజుకి హోమ్ని రూ.60వేలు, టాటా వాహనం రూ.50వేలు, మారుతి సుజుకి హోమ్ని రూ.50వేలుగా ప్రభుత్వ ధర నిర్వహించినట్లు తెలిపారు. వేలంలో పాల్గొనే వారు రూ.5 వేలు డిపాజిట్ చెల్లించి పాల్గొనాలని సూచించారు. ఆసక్తి గల వారు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

### 'స్త్రీనిధి రుణాలపై అప్రమత్తంగా ఉండాలి'

అమరచింత, జూన్ 19: మహిళలు ఆర్థికంగా ఎదగాలని ప్రభుత్వం మహిళా సంఘాల సభ్యులకు పావలా వడ్డీకే స్త్రీనిధి రుణాలను అందజేస్తుందని, స్త్రీనిధి రుణాలను పొందిన మహిళా సంఘాల సభ్యులు తిరిగి చెల్లించేటప్పుడు రసీదు తీసుకొని జాగ్రత్తగా ఉంచుకోవాలని మున్సిపల్ కమిషనర్ మహ్మద్‌ఖాజా, మెప్మా కో ఆర్డినేటర్ యువరాజు సూచించారు. మున్సిపల్ కార్యాలయంలో మహిళా సంఘాల సభ్యులకు పొదుపు, వీధి వ్యాపారులకు అందజేసిన రుణాలు, స్త్రీనిధి రుణాలు తదితర అంశాలపై సోమవారం అవగాహన కల్పించారు. మహిళా సంఘాల సభ్యులు తీసుకున్న స్త్రీనిధి రుణాలను తిరిగి చెల్లించినా బకాయిలుగా చూపుతున్నారని ఫిర్యాదులు పెరుగుతున్నాయని, నిధులు తప్పుదోవ పట్టకుండా ఉండేందుకే అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు.

# ప్రతిఒక్కరూ బాధ్యతగా మొక్కలు పెంచాలి

- జెడ్పీ చైర్మన్ లోకనాథ్‌రెడ్డి, కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్
- జిల్లా కేంద్రంలో అర్బన్ పార్కు ప్రారంభం



హరితహారం కార్యక్రమంలో మొక్కలు నాటుతున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

వనపర్తి రూరల్, జూన్ 19 : జిల్లాలో విరివిరిగా మొక్కలు పెంచడంలో ఒక సామాజిక బాధ్యతగా వ్యవహరించాలని జెడ్పీ చైర్మన్ లోకనాథ్‌రెడ్డి, కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని మెడికల్ కాలేజ్ సమీపంలో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా డీఎఫ్‌వో నవీన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అర్బన్ పార్కును సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్మన్, కలెక్టర్, ఏఎస్పీ షాకీర్ హుస్సేన్, డీఎఫ్‌వోతో కలిసి మొక్కలను నాటి నీళ్లు పోశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పచ్చదనంపై ప్రత్యేకశ్రద్ధ వహించి హరితహారం కార్యక్రమంతో కోట్ల మొక్కలను నాటుతుందన్నారు. దీనిని కేవలం ప్రభుత్వ బాధ్యతగానే కాకుండా ప్రతిఒక్కరూ తమ బాధ్యతగా వ్యవహరించి మొక్కలను నాటడమే కాక వాటిని సరక్షించాలన్నారు. ఒక గ్రామ పంచాయతీకి కావాల్సిన మొక్కల కోసం అదే గ్రామంలో నర్సరీ ఏర్పాటు చేసుకొని మొక్కలను పెంచుతున్నట్లు తెలిపారు. దీంతో గ్రామాల్లో పచ్చదనం పర్చుకుంటుందన్నారు. రాష్ట్రంలో తొమ్మిదేండ్ల పాలనలో హరితహారంతో అటవీశాతం 6.6 పెరిగిందని, దానిని భవిష్యత్తులో మరింత పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అంతకుముందు అటవీశాఖ ఆధ్వర్యంలో జిల్లాలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల నివేదికను డీఎఫ్‌వో నవీన్‌రెడ్డి చదివి వినిపించారు.

### పల్లె పల్లెనా హరితహారం

దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండలంలోని పెద్దగూడెం సర్పంచ్ కొండన్న, కడుకుంట్లలో హరితాబాలకృష్ణ, నాచహళ్లిలో భాగ్యలక్ష్మి, చందాపూర్‌లో చెన్నారెడ్డి, రాజపేటలో జ్యోతీమాధవ్‌రెడ్డి, అంకూర్‌లో విష్ణువర్ధన్‌రెడ్డి, చిట్యాలలో భానుప్రకాశ్‌రావు, చిమనగుంటపల్లిలో రామేశ్వరి, అచ్యుతాపురంలో శారదాఅశన్ననాయుడుతో కలిసి వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, అధికారులు మొక్కలను నాటారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గట్టుయాదవ్, వైస్‌చైర్మన్ వాకిటి శ్రీధర్, డీఎస్పీ ఆనంద్‌రెడ్డి, డీఆర్డీవో నర్సింహులు, డీపీవో సుధాకర్‌రెడ్డి, జెడ్పీ సీఈవో శ్రావణ్‌కుమార్, వివిధ ప్రభుత్వశాఖల అధికారులు, అటవీశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను త్వరగా పూర్తిచేయాలి

- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్
- మున్సిపల్ అధికారులతో కలిసి పనుల పరిశీలన



పట్టణంలో అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న కలెక్టర్

వనపర్తి, జూన్ 19 : మున్సిపాలిటీ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అధికారులను ఆదేశించారు. మున్సిపాలిటీ పరిధిలో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులను సోమవారం పరిశీలించారు. రామా టాకీస్ వద్ద చేపడుతున్న మురుగుకాల్వ పనులను పరిశీలించి మాట్లాడారు. కాల్వపై, రోడ్డుకు ఇరువైపులా ఉన్న అక్రమ కట్టడాలను తొలగించాలని, కాల్వ పనులను వెంటనే పూర్తి చేయాలని సూచించారు. అనంతరం ఇందిరాపార్కు వద్ద ఉన్న కరెంట్ స్తంభాన్ని పరిశీలించి వెంటనే మార్చాలని, వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయాలని సూచించారు. దుకాణాల ఎదుట ఏర్పాటు చేసిన పేరుతో కూడిన బోర్డులు, రోడ్లపై ఉన్న తోపుడు బండ్లను, టీస్టాళ్లను తీసివేయాలన్నారు. ఇందిరా పార్కును పునరుద్ధరించాలని, మున్సిపాలిటీ పరిధిలోని వివిధ సమస్యలను గుర్తించి మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. కలెక్టర్ వెంట మున్సిపల్ చైర్మన్ గట్టుయాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, కమిషనర్ విక్రమసింహారెడ్డి, ఏఈ భాస్కర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పోషకాహారంతో మెరుగైన ఆరోగ్యం



పీహెచ్‌సీలో గర్భిణులకు న్యూట్రిషన్ కిట్లను అందజేస్తున్న ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి

పానగల్,జూన్19: గర్భిణులు పోషకవిలువలతో కూడిన ఆహారాన్ని తీసుకొని ఆరోగ్యంగా జీవించాలని ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. మండలకేంద్రంలోని పీహెచ్‌సీలో గర్భిణులకు న్యూట్రిషన్ కిట్లను సోమవారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ గర్భిణులకు అందిస్తున్న కిట్లలో న్యూట్రిషన్ పౌడర్, ఒక కిలో ఖర్జూరపు పండ్లు, అరకిలో నెయ్యి, మూ డు ఐరన్ సిరప్‌లు, పల్లీ పట్టీలు ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో తాసీల్దార్ చక్రపాణి, ఎంపీడీవో నాగేశ్వర్‌రెడ్డి, డాక్టర్ హరినాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### గర్భిణులకు కేసీఆర్ న్యూట్రిషన్ కిట్లు పంపిణీ

పెబ్బేరు, జూన్ 19 : గర్భిణులు రక్తహీనతను ఎదుర్కొని తల్లీ,బిడ్డ ఆరోగ్యంగా ఉండేందుకుగానూ తెలంగాణ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన న్యూట్రిషన్ కిట్లను పెబ్బేరు పీహెచ్‌సీలో మహిళలకు సోమవారం వైద్యులు రాకేశ్‌రెడ్డి, రాముడు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గర్భిణులు కాన్పు అయ్యేంత వరకు ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కిట్లలో న్యూట్రిమిక్స్ పౌడర్, ఐరన్ సిరప్‌లు, ఖర్జూరపండ్లు, నెయ్యి, ఆల్బెండజోల్ మాత్రలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది అమృత, సత్యమ్మ, వెంకటసుబ్బమ్మ, సూర్యనారాయణ, రాజశేఖర్, రాజేశ్‌గౌడు పాల్గొన్నారు.

### వీపనగండ్ల మండలంలో..

వీపనగండ్ల, జూన్ 19: గర్భిణులు ఆరోగ్యంగా ఉండేందుకు న్యూట్రిషన్ కిట్లు ఎంతగానో ఉపయోగపడుతాయని మండల వైద్యాధికారి వంశీకృష్ణ అన్నారు. మండలకేంద్రంలోని పీహెచ్‌సీలో 54మంది గర్భిణులకు న్యూట్రిషన్ కిట్లను ఎంపీపీ కమలేశ్వర్‌రావు, రైతు బంధు సమితి మండలాధ్యక్షుడు ఎత్తం కృష్ణయ్య పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో కతలప్ప, సర్పంచు నరసింహారెడ్డి, ఎంటీటీసీ భాస్కర్‌రెడ్డి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### 'నల్లాలను తీసివేస్తే ఉపేక్షించం'

కొత్తకోట, జూన్ 19 : మిషన్ భగీరథ నల్లాలకు బిగించే చెర్రాలను తొలగిస్తే ఉపేక్షించమని జెడ్పీవైస్ చైర్మన్ వామన్‌గౌడ్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ మండలంలోని రాయినిపేటలో మిషన్ భగీరథ నల్లాలకు ఉండే చెర్రాలను తొలగించి నీరు రాకుండా కొందరు రాజకీయ నాయకులు ఆరోపణలు చేయడం సమంజసం కాదన్నారు. తాగునీరు వస్తలేవని ప్రతిపక్షాలు ప్రభుత్వంపై నిందలు వేస్తున్నదని, ప్రజలు వారికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ చెన్నకేశవరెడ్డి, రైతు సంఘం అధ్యక్షులు కొండారెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షులు ఆకుల శ్రీను, జగన్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

### దాతృత్వం మరువలేనిది

పానగల్, జూన్19 : సమాజంలో ఆర్థికంగా, విద్యాపరంగా వెనుకబడిన వారికి సాయం చేయడం మరువలేనిదని ఎంఈవో లక్ష్మణ్‌నాయక్, సర్పంచ్ వెంకటయ్యయాదవ్ అన్నారు. మండలంలోని దవాజీపల్లి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో పేద విద్యార్థులకు సరస్వతమ్మ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో దాతలు అనురాధ, రాజేశ్వర్‌రెడ్డి దంపతులు రూ.60వేలు విలువ గల పెన్నులు, బ్యాగులు, నోట్‌పుస్తకాలను సోమవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో రిటైర్డు ఎంఈవో రఘునాథ్‌రెడ్డి, మాజీసర్పంచ్ కృష్ణయ్యగౌడ్, బీఆర్ఎస్ నాయకులు యుగేందర్‌గౌడ్, హెచ్ఎం భద్రూనాయక్, ఉపాధ్యాయులు లక్ష్మణ్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

### ప్రధానోపాధ్యాయులకు నోట్ పుస్తకాల అందజేత

పెద్దమందడి, జూన్ 19 : రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు అందించే ఉచిత నోట్ పుస్తకాలను సోమవారం మండలకేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో ఎంఈవో జయశంకర్ ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ ఏడుగురు ప్రధానోపాధ్యాయులకు 1400 మంది విద్యార్థులకు సరిపడా ఉచిత నోట్ పుస్తకాలను అందజేసినట్లు తెలిపారు. అదేవిధంగా జూలై 1 నుంచి పాఠశాలల్లో రాగి జావను అందించాలని ప్రభుత్వం ఆదేశించిందని రాగిజావను అందించేందుకు కావాల్సిన సామగ్రిని హెచ్ఎంలకు అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఎంలో గోపినాథ్, రాములు పాల్గొన్నారు.

### హెల్త్‌కేర్ సెంటర్‌కు స్థల పరిశీలన

కొత్తకోట, జూన్ 19: పట్టణంలోని 6వ వార్డులో హెల్త్‌కేర్ సెంటర్ కోసం సోమవారం మున్సిపల్ చైర్‌పర్సన్ సుకేశిని, పీఆర్ డిప్యూటీ ఈఈ నాగేశ్వర్‌రావు స్థల పరిశీలన చేశారు. పీహెచ్‌సీ సమీపంలో స్థలాన్ని కేటాయించగా ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి రూ. 20లక్షల నిధులు మంజూరు చేశారని, నిర్మాణ పనులు త్వరలోనే చేపడతామని మాజీ జెడ్పీటీసీ విశ్వేశ్వర్ తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్ సంధ్య, పద్మ, రాములుయాదవ్, కొం డారెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షుడు బాబురెడ్డి, కమిషనర్ శ్రీనివాసులు, ఏఈ షబ్బీర్, రవీందర్‌రెడ్డి, సుభాష్ పాల్గొన్నారు.

### ఇసుక డంపులు సీజ్

పెబ్బేరు, జూన్ 19: మండలంలోని రంగాపురం గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక డంపులను సీజ్ చేసినట్లు తాసీల్దారు అబ్రహంలింకన్ సోమవారం తెలిపారు. 30ట్రాక్టర్ల ఇసుకను స్వాధీనం చేసుకొని మైనింగ్ అధికారులకు సమాచారం అందించినట్లు చెప్పారు. కార్యక్రమంలో పోలీసులు, తమ సిబ్బంది పాల్గొన్నారని తెలిపారు.